epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 107 | మంగళవారం | 10.09.2024




# చేనేతకు చేయూత

## రూ.30 కోట్ల చేనేత రుణాలు మాఫీ చేస్తాం

## ఐఐహెచ్‌టీ సంస్థకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలి

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మన చౌరాస్తా :**

రాష్ట్రంలోని చేతనే కార్మికులను ఆదుకుని, వారికి చేయూతనిచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ప్రారంభించిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టీ) సంస్థకు స్వతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలని ఆయన నిర్ణయించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఐఐహెచ్‌టీ సంస్థను సోమవారం సీఎం ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, చేనేత సంఘాల నేతలు, చేనేత కుటుంబీకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ సమాజంలో ఆత్మగౌరవంతో బతకడానికి రైతన్న ఎంత ముఖ్యమే నేతన్న కూడా అంతే ముఖ్యం అన్నారు. రూ.30 కోట్ల మేరకు ఉన్న నేతన్న రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాలకు చెందిన 63 లక్షల మంది మహిళలకు ప్రతి ఏటా ఒక్కొక్కరి రెండు మంచి డిజైన్ తో కూడిన నాణ్యమైన చీరలను అందించాలన్నారు. ఏడాదికి




1.30 కోట్ల చీరలను నేతన్నలకు ఆర్డర్ ఇస్తామని, చేనేతకు చేయూత పథకం కింద రూ.290 కోట్లు సహా నేతన్నల కోసం పెండింగ్ బిల్లులు కలిపి మొత్తంగా రూ. 335 కోట్ల విడుదల చేస్తామని ప్రకటించారు. హ్యాండ్లూమ్ టెక్నాలజీలో తెలంగాణ విద్యార్థులు చదువుకోవాలంటే బయటి రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితులను గమనించి, ఐఐహెచ్‌టీని హైదరాబాద్‌కు ఇవ్వాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి పియూష్ గోయల్ కలిసి కోరగా, రాజకీయాలకు అతీతంగా ఆమోదించారని తెలిపారు. విద్యా సంవత్సరం నష్టపోకుండా ఉండేందుకు ఈ ఏడాది నుంచే అడ్మిషన్లు ప్రారంభించడానికి నాంపల్లిలో ఖాళీగా ఉన్న తెలుగు యూనివర్సిటీ భవనంలో ఈ సంస్థను ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. ఈ సంస్థలో చేరిన విద్యార్థులకు అన్ని వసతులు కల్పించడంతో పాటు నెలకు రూ.2,500 చొప్పున స్కాలర్ షిప్ మంజూరు చేస్తామన్నారు.

## గిరిజనులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

2



ప్రజావాణితో సమస్యల

2

## సత్వర పరిష్కారం

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



ప్రజాకవి కాళోజీకి

3

## ఘన నివాళి

- పలుచోట్ల తెలంగాణ భాషా దినోత్సవం




రాష్ట్రంలో ఆ మూడు చోట్ల

3

## ఉప ఎన్నికలు

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు